# కొత్త రచయితలు

## లవ్ స్టోరీ

### ఇది ఓ ప్రేమ ఇది ఓ పెళ్ళి



అప్పుడు నాది పరికిణీ జాకెట్లు వేసుకునే వయసు. ఒక రోజు మా ఇంటికి ఒక అబ్బాయి వచ్చాడు. అతని పేరు శంకర్ నారాయణ. పాలిటెక్నిక్ ఫైనలియర్ చదువుతున్నాడట.

మా నాన్నగారు, అమ్మగారు అతన్ని ఎంతో ఆప్యాయంగా పలకరించారు. తరువాత నన్ను, మా తమ్ముళ్ళని పిలిచి మాకు పరిచయం చేశారు. అతను నన్ను చూసీ చూడనట్టు ఊరుకున్నాడు కాని నాతో ఒక్క మాట కూడా మాట్లాడలేదు. నాకు కొంచెం కోపం వచ్చిన మాట నిజమే గాని అంతగా పట్టించుకోలేదు.

అతన్ని నేను చిన్నప్పుడు చూడడం వలన ఇప్పుడు గుర్తుపట్టలేనంతగా మారిపోయాడు. అతను వచ్చిన మరునాడే వెళ్ళిపోయాడు.

ఆ తరువాత మా నాన్నగారు మమ్మల్నందరినీ వేసవి శెలవులకి వాళ్ళింటికి తీసుకెళ్ళారు. ఆ అబ్బాయి వాళ్ళమ్మగారు నాతో చాలా ఆప్యాయంగా మాట్లాడారు. కాని అతను మాత్రం నాతో మాట్లాడేవాడు కాదు.

మా నాన్నగారు వాళ్ళు నలుగురన్నదమ్ములు. ఎనమండుగురు అప్పచెల్లెళ్ళు అన్న మాట. నలుగురన్నదమ్ములకీ నేనొక్కదాన్నే ఆడపిల్లని. మిగిలిన వాళ్ళంతా మొగ పిల్లలు.

అందరూ నన్ను చాలా ముద్దుగా చూసేవారు. దానితో నాకు గారాంతో పాటు అందరూ నన్ను స్పెషల్‌గా చూడాలన్న కోరిక కూడా కలిగింది. ఇతను ఎప్పుడైతే మాట్లాడలేదో దాంతో నాకు విపరీతమైన కోపం వచ్చింది.

అతను నన్నేమైనా అంటే అసలు ఊరుకునే దాన్ని కాదు. దాంతో వాగ్యుద్ధం ప్రారంభమయ్యేది. పెద్దవాళ్ళు వచ్చి సర్ది చెప్పేవారు.

నేను ఎనిమిదవ తరగతి చదువుతుండగానే అతనికి ఉద్యోగమొచ్చింది. ఆ తరువాత అతను అప్పుడప్పుడు మా ఇంటికి వచ్చి వెళ్తాండేవాడు.

వయసు పెరిగే కొద్దీ పోట్లాటలతోనే మా స్నేహం పెరిగిందని అనుకోవచ్చు. ఎంత పోట్లాడుకున్నా అతను మళ్ళీ ఎప్పుడు వస్తాడా అని ఎదురుచూసేదాన్ని. అతను కూడా అలాగే వచ్చేవాడు. కానైతే ఎప్పుడూ ఒకరి వంక మరొకరు సీరియస్‌గా చూసుకునే వాళ్ళం. మేమిద్దరం మాట్లాడుకుంటే అది తప్పకుండా పోట్లాటకే దారి తీసేది. ఎప్పుడూ గొడవలు వస్తున్నాయని నేను మాట్లాడకుండా ఊరుకుంటే ఏదో మాట కలిపి నన్ను రెచ్చగొట్టి పోట్లాటకి దింపేవాడు.

ఇలా కొంతకాలం జరిగాక నేను టెన్త్ ఫస్ట్‌క్లాస్‌లో పాసయినట్టు రిజల్ట్స్ వచ్చాయి ఒక రోజు. మా నాన్నగారు మా వాళ్ళ అందరికీ ఈ విషయం లెటర్స్ వ్రాశారు. నేను అతనికి వ్రాద్దామా అని అనుకున్నాను. కాని ఇంతలో నాకో ఆలోచన వచ్చింది.

నాకు అతని మీద ప్రేమ ఏర్పడింది. అతనికి కూడా నా మీద ప్రేమ కనుక వుంటే ఈ విషయం తెలుసుకుని తప్పకుండా నాకు కంగ్రాట్స్ చెప్పడానికి వస్తాడు అనిపించింది.


రచయిత్రి చిరునామా:

శ్రీమతి జి.వి.లక్ష్మి

వైఫ్ ఆఫ్ శంకర నారాయణ బి.ఇ.,

C.E's డ్రాయింగ్ ఆఫీసు,

విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్

విశాఖపట్నం.

నా ఊహ నిజమైంది. అతను నా వైపు చిరునవ్వుతో చూశాడు. ఎప్పుడూ నా వైపు కోపంగా చూసే అతను నా వైపు అలా చూడడంతో నాకు సిగ్గనిపించింది.

"ఏయ్ పరీక్ష పాసైనట్టు నాకు చెప్పకపోయినా నేను మాత్రం నీకు కంగ్రాట్స్ చెప్పడానికి వచ్చాను చూశావా?" అన్నాడు.

అతను ఆ అడిగిన తీరులోను, ఆ నవ్వులో ఎప్పుడూ లేని కొంటెతనం కనిపించింది. ఎందుకో తెలీదు అతని మొహంలోకి చూడలేకపోయాను. అంతే! అక్కడ నుంచి తుర్రుమన్నాను. అతనున్న రెండు రోజులు అతనికి ఎదురు పడకుండా జాగ్రత్త పడ్డాను.

కానైతే వెళ్లేముందు మాత్రం ఎవరూ చూడకుండా నా దగ్గర కొచ్చి 'వెళ్లొస్తా'నని చెప్పాడు. ఎప్పుడూ లేనిది అలా చెప్పేటప్పటికి అప్రయత్నంగా 'మళ్లీ ఎప్పుడు' అని అడిగాను.

దానికి అతను కొంటెగా నవ్వుతూ 'నువ్వు తలుచుకున్నప్పుడు' అని చెప్పి వెళ్లిపోయాడు. అతను వెళ్లిన వారం రోజులకే ఒక లెటర్ మా నాన్నగారికి వచ్చింది. అది చూసిన నా మనసు ఆనందంతో పురివిప్పిన నెమలే అయ్యింది.

ఇంతకీ ఆ లెటర్ నా మేనత్త దగ్గర నుంచి వచ్చింది. వాళ్లబ్బాయి నన్ను చేసు కోడానికి ఇష్టపడుతున్నాడని, ముహూర్తాలు మీ కిష్టమైతే త్వరలోనే పెట్టించమని.

అంతే! ఆ తర్వాత అన్నీ కలలోలా జరిగిపోయాయి. ఏమిటి అతన్ని ప్రేమించి నేను మా బావని చేసుకున్నా నేమిటా అని ఆశ్చర్య పోతున్నారా! లేదండీ అతన్నే చేసుకున్నాను. ఎందుకంటే అతనే నా బావ, నా బావే అతను. మీ డౌట్ తీరిందా! ఇక నా పేరు కావాలా మీకు — లక్ష్మి, మా బావ పేరు నారాయణ. ఇదండీ లక్ష్మీనారాయణరావుల 'లవ్ స్టోరీ' - 'పెళ్లి స్టోరీ.'

●

## లంచం

"నేనులంచం తీసుకుంటున్నట్లు ప్రచారం చేస్తున్నావుటగా?" సీరియస్‌గా అడిగాడు గుమస్తాని బాస్.

"ఎంత మాట! అలా చేసిన తేదు సార్! అందులో కొద్దిగా కూడా నాకివ్వడం లేదని మాత్రం అన్నాను" అన్నాడు వినయంగా గుమస్తా.

— జీడిగుంటు నరసింహమూర్తి

# తరాలు - అంతరాలు

హిందీ: సాహు మధుప్

తెలుగు: కాలిపు కూర్మావతారం

ఓ గ్రామంలో హిందువులకు ఒకే ఒక ఆలయం వుంది. అది సుమారు ఓ వెయ్యి సంవత్సరాల ప్రాచీనమైన ఆలయం. అయితే, ఆ ఆలయం నేటికీ బాగా శిథిలమై పోయింది. ఒకప్పుడు అక్కడో ఆలయం వుండేదని చెప్పేందుకు ఇప్పుడా ప్రదేశంలో ఆలయం పేరిట బాగా విరిగి పడిపోయిన రాతి గోడలున్నాయి. గర్భ గృహంలో ఓ మూల సిందూరంతో వున్న విగ్రహం వుంది. దూరాన్నుంచి చూస్తే మాత్రం ఆ విగ్రహం నల్లని రాతిలా కనిపిస్తూ వుంటుంది. గ్రామస్తులు ఆలయ దేవతకు గ్రామదేవతని పేరు పెట్టారు. దేవి విగ్రహం ఎదుట హోమం బూడిద, యీ బూడిదతోపాటు కొబ్బరి చిప్పలు కూడా రాసులుగా పడి వుండేవి. అయినప్పటికీ, మా గ్రామంలో వెయ్యి సంవత్సరాల ప్రాచీన దేవాలయం వుందని ఆ గ్రామస్థుల కెంతో గర్వంగా వుంది. ఆ గ్రామానికి పొరుగూరు నుంచి బంధువులెవరైనా వస్తే అతనికి ఆలయం తప్పక చూపిస్తారు. ఆలయం వెయ్యి సంవత్సరాల ప్రాచీన మైందని చెప్పేటప్పుడు గ్రామంలోని వృద్ధుల ముఖాల్లోకాంతి కనిపించేది.

ఓసారి కుంభవృష్టిగా వర్షం కురవగా ఆలయపైకప్పు పడిపోయింది. గోడకూడా కూలిపోయింది. ఇందువల్ల పూజారి కూర్చోడానికి క్కూడా చాలా కష్టంగా వుంది. ఈ పరిస్థితి చూసి గ్రామ యజమాని పంచాయతీని పిలిపించి సమావేశం జరిపించాడు. ఆలయం బాగు చేయాలని నిర్ణయించారు. కానీ పాత, క్రొత్త తరాల మధ్య తలఎత్తిన అభిప్రాయ బేధాల కారణంగా ఏ నిశ్చయానికి రాకపోవడం చూసి గ్రామ యజమాని తన ఉద్దేశం తెలియజేశాడు. "ఆలయ నిర్మాణ విషయంలో కేవలం మూడు సలహాలు క్రొత్తతరం వాళ్ళు, మూడు సలహాలు పాత తరం వాళ్ళు యివ్వాలి. ఆరు సలహాల్ని గౌరవించి మేము ఆలయం పని ప్రారంభిస్తాం" అని చెప్పాడు. యజమాని మాట అందరూ ఒప్పుకున్నారు.

నవయువకులు తమ మూడు సలహాలు వివరించారు:

1. పాత ఆలయం బాగు చేయడానికి బదులుగా క్రొత్త ఆలయాన్ని నిర్మించాలి.

2. క్రొత్త ఆలయానికి అన్నీ క్రొత్త సామాన్లే వాడాలి.

3.పాత ఆలయ స్థానంలోనే క్రొత్త ఆలయం నిర్మించాలి.

తరువాత పాత తరానికి చెందిన వృద్ధులు తమ మూడు సలహాలు వివరించారు:

1. క్రొత్త ఆలయంలో పాత ఆలయం తాలూకు విగ్రహాన్నే ప్రతిష్ఠించాలి.

2. క్రొత్త ఆలయం డిజైన్ పాత ఆలయం మాదిరిగానే వుండాలి.

3. క్రొత్తఆలయం నిర్మాణం కానంతవరకు పాత ఆలయాన్ని పడగొట్ట కూడదు.



పాపినేని శివశంకర్

## చిక్కుముడి-10

సమాధానము

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 అ | క్ష్మి | ■ | ■ | 2 గు | 3 ర | జా | 4 డ |
| ల్ల | ■ | ■ | ■ | ■ | వ | ■ | య్యు |
| 5 సాం | లో | చ | 6 న | ■ | ర | ■ | ■ |
| ని | ■ | ■ | 7 వ | 8 ర | వ | ■ | ■ |
| ■ | ■ | 9 నె | ల | వు | ■ | ■ | 10 కు |
| ■ | ■ | ల | ■ | 11 తు | లా | కో | టి |
| 12 ఈ | ■ | వం | ■ | ■ | ■ | ■ | లి |
| 13 పి | ను | క | ల | ■ | ■ | 14 నో | ము |